UTF

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

A.P.UNITED TEACHERS' FEDERATION

చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002

ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

Shaik Sabjee 9440016343

P. Babu Reddy 9490300650

ప్రచురణార్థం

తేది: 11.07.2020

# సిఫార్సు బదిలీలు రద్దు చేయాలి

**- యుటియఫ్**

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా రాజకీయ పలుకుబడితో చేసిన అక్రమ బదిలీలు రద్దు చేయాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డిలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

గత మూడేళ్ళుగా ఉపాధ్యాయు లంతా బదిలీలకోసం ఎదరు చూస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులకు బదిలీలు చేయుటకు ఫైల్సు నడుస్తున్నాయి.

మరోవైపు రాజకీయ పలుకుబడి కలిగినవారికి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెక్రటేరియేట్ నుండి బదిలీ ఉత్తర్వులు ఇవ్వడం సామాన్య ఉపాధ్యాయులందరికీ అన్యాయం చేయడమేనని వారు అన్నారు.

ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు అందరికీ న్యాయం చేయాలి తప్ప కౌన్సిలింగ్ నిబంధనలకు నీళ్ళొదిలి కొంతమందికే ఎలా చేస్తారని వారు అన్నారు.

2019లో బదిలీలపై బ్యాన్ తొలగిస్తూ ఉద్యోగులకు ఇచ్చిన ఉత్తర్వులు జిఓ ఎంఎస్ నం. 45, తేదీ.24.06.2019లో విద్యాశాఖలో ఉపాధ్యాయులకు బదిలీలు లేవని స్పష్టంగా ఆదేశాలు ఉన్నవి.

జిఓ ఎంఎస్ నం.59, తేదీ.04.07.2019 యిచ్చిన ఉత్తర్వులలో 2019 జులై 11 తర్వాత అన్ని రకాల బదిలీలపై నిషేధం ఉన్నట్లు ఆదేశాలు ఉన్నాయి. కానీ విద్యాశాఖలో అవే ఉత్తర్వులు రెఫరెన్స్‌లో పెట్టి నిబంధనలకు భిన్నంగా బదిలీలు ఎలా చేస్తున్నారని వారు ప్రశ్నించారు.

ప్రధానంగా కడప, నెల్లూరు, అనంతపురం జిల్లాల్లో ఈ బదిలీలు జరిగాయి. ఇందులో మ్యూచువల్ బదిలీలు కూడా ఉన్నాయి. కొందరికి వారు కోరుకున్న పోస్టు లేకపోతే పట్టణాలకు దగ్గరగా వేయాలని, ఒక్కరికే నాలుగు పాఠశాలల్లో 20 శాతం హెడ్‌ఆర్‌ఏ పోస్టులలో ఎక్కడైనా వేయాలని ఉత్తర్వులు ఇవ్వడం చూస్తే రాజకీయ పలుకుబడి ఎంత పనిచేస్తుందో అర్థం అవుతోందన్నారు. ఇంకా పెద్ద సంఖ్యలో పైరవీలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

కౌన్సిలింగ్ ద్వారా బదిలీలకు ఉత్తర్వులు ఇచ్చేముందు జరుగుతున్న ఈ రాజకీయ పైరవీ బదిలీలు అన్ని రద్దు చేయాలని, వెంటనే బదిలీల షెడ్యూలు ప్రకటించాలని యుటియఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

పి. బాబురెడ్డి
(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి